పి.యస్.ఆర్. పిక్చర్స్
విక్రమార్క విజయం

## నటీనటులు

నటసార్వభౌమ - యస్. వి. రంగారావు, రామకృష్ణ బాలయ్య, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, బాలకృష్ణ మోదుకూరి సత్యం, అర్జా జనార్ధనరావు, మోహన్ నల్లరామ్మూర్తి, సీతారాం, వీరయ్య, డా॥ రమేష్

అంజలిదేవి. విజయనిర్మల, రాజశ్రీ, జ్యోతిలక్ష్మి ధనశ్రీ, విజయశ్రీ, శ్రీవాణి, స్నేహప్రభ, కల్పన కళ్యాణి, షషీదా, పద్మ, బేబీగౌరి, బేబీబ్రహ్మాజి

---

: విడుదల :

ఆంధ్ర : శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్సు
సీడెడ్ : శ్రీ గౌరీ పిక్చర్సు
నైజాం : శ్రీ పద్మా పిక్చర్సు
మైసూరు : అజంతా మూవీస్
తిరుపతి : శ్రీ వెంకటరమణ పిక్చర్సు

# విక్రమార్క విజయం
## చిత్రకథ

విక్రమార్కుడి సాహసానికి మెచ్చి మహాకాళి ప్రత్యక్షమై దీవించింది, ఆ మహారాజు గొప్పతనానికి ఇంద్రుడుకూడ సంతోషపడి ముప్పైరెండు బొమ్మలున్న సింహాసనం ఇస్తూ, వెయ్యేండ్లు రాజ్యం పరిపాలిస్తావని దీవించాడు. వికాళ రాజైన భేతాళుడు ఆ చక్రవర్తికి నమ్మినబంటుగా సేవ చేయసాగాడు. ఇంత ఘనత గడించుకున్నా ఆ రాజుకి ఏమాత్రం గర్వం లేకపోగా ప్రజల్ని కన్న బిడ్డల్లా పరిపాలించసాగాడు.

సువర్ణ నగరాన్ని పరిపాలిస్తున్న వీరసేన మహారాజు పాతాళ లోక రాక్షసుణ్ణి జయించి, బలిచక్రవర్తి మెప్పు పొందటమేగాక మణిమయ సింహాసనాన్ని బహుమతి పొంది వచ్చాడు. గొప్పవాడే కాని మహాగర్విష్టి. తనంతటివాడీ భూప్రపంచంలో లేరనీ, రాజులందరూ తనకాళ్ళకి మోకరిల్లాలని ప్రగల్భాలు పలకటంతో పదిమందిలో భేతాళుడు పకపకా నవ్వాడు. వీరసేనుడికి ఒళ్ళు మండింది. "విక్రమార్కుణ్ణి జయించి తీర్తాను చూసుకో" అని శపథం చేశాడు. గుండె చీల్చి భద్రకాళి పాదాలను హృదయకుసుమంతో పూజించాడు. విక్రమార్కుణ్ణి జయించాలని ఎన్నో శక్తులు పొందాడు భద్రకాళి నుండి.

లోకమోహిని స్వయంవర సభకు విక్రమార్కుడొస్తున్నాడని, అతణ్ణి పరాభవించాలని వీరసేనుడు పెళ్ళికొడుకుగా ముస్తాబై వెళ్ళాడు. విక్రమార్కుడు రానేలేదు! లోకమోహిని ఇక తనదేనని ఉప్పొంగిపోయాడు. కాని రాకుమారి రత్నాల వ్యాపారి మెడలో దండవేసేసరికి పుండుమీద కారం చల్లినట్లయింది వీరసేనుడికి.

వీరసేనుడి ఆర్భాటాన్ని, అహంకారాన్ని అణచటానికి రత్నాల వ్యాపారిగా వచ్చింది ఇంతకూ ఆ విక్రమార్కుడే. రాత్రికి రాత్రి రాకుమారిని వీరసేనుడు ఎవరికీ తెలీకుండా ఎత్తుకుపోయి, ఏమీ

ఎరగనట్లూ, రత్నాల వ్యాపారికి ఆ నేరం అంటుగట్టి వెళ్ళిపోయాడు. పాపం రత్నాల వ్యాపారిగా ఉన్న విక్రమార్కుడని, గాజుల వ్యాపారిగా ఉన్న భట్టిని బంధించి దండించసాగాడు లోకమోహిని తండ్రి. నిజరూపంలో విక్రమార్కుడు బయటపడేసరికి అపరాధం మన్నించమని వేడుకున్నాడు. లోకమోహిన్ని వెదికి తెస్తానని విక్రమార్కుడు భట్టితో బయలుదేరాడు.

వీరసేనుడి వికృత మాంత్రిక రూపంచూసి లోకమోహిని ఒక ఉపాయం పన్నింది. తన ప్రాణసఖి అయిన గంధర్వకన్య మణిమంజరిని వివాహం ఆడివస్తే తాను వీరసేనుణ్ణి అంగీకరిస్తాననీ, మణిమంజరీ, తాను ఒకరినే వివాహం ఆడే ఒప్పందం ఉన్నదనీ చెప్పింది అలాంటి ఒప్పందం చేసుకొని ఉన్నమాట నిజమే.

మణిమంజరి విక్రమార్కుణ్ణి కలుసుకొని శివాలయానికి తీసుకెళ్ళింది. తనతండ్రి పెట్టిన పరీక్షలో అక్కడ విజయం పొంది శివుణ్ణి ప్రసన్నం చేసుకుంటే తనని వివాహ మాడటమేకాక లోకమోహిని జాడకూడా తెలుస్తుందని విక్రమార్కుడికి చెప్పింది. అదేసమయానికి వీరసేనుడుకూడ అక్కడికొచ్చాడు. శివాలయంవద్ద పరీక్షలో ఓడిపోయికూడా మణిమంజరి వెంటపడి గంధర్వలోకానికి వెళ్ళాడు. విక్రమార్కుడు విజయం సాధించి శివునివల్ల లోకమోహిని జాడ తెలుసుకొని భట్టిని సువర్ణనగరానికి పంపాడు లోకమోహిన్ని విడిపించటానికి. తాను శత్రువును ఎదిరించటానికి గంధర్వలోకం వెళ్లాడు.

గంధర్వ లోకంలో మణిమంజరి అక్క రూపవతి వీరసేనుడిని వరించింది. విక్రమార్కుడు చిలుక దేహంలో ప్రవేశించి వీరసేనుడికి బుద్ధిచెప్పే ప్రయత్నంలో ఉండగా రూపవతి కుట్రపన్ని మణిమంజరిని మానవ స్త్రీగా భూలోకానికి తోసేసి, విక్రమార్కుడి దేహం అపహరించి వీరసేనుడితోసహా సువర్ణనగరంలోని రహస్య గుహకు బయలుదేరింది. పాపం చిలుక రూపంలోవున్న విక్రమార్కుడు తన దేహం కోసం సువర్ణనగరానికి వస్తున్నాడు.

భట్టి యుక్తిగా లోకమోహినీదేవిని విడిపించి తెస్తుండగా రూపవతి వీరసేనుడి ఆజ్ఞగా ఆమెను కలుసుకొని, ముసలిదానిగా మూగదానిగా మార్చేసింది. భట్టినుండి వేరుచేసింది.

వీరసేనుడు విక్రమార్కుడు దేహంలో ప్రవేశించి, ఉజ్జయినీకి వెళ్ళి సాలభంజికల సింహాసనం ఎక్కబోయాడు. భట్టి పిల్లలిద్దరూ వీరసేనుడి ఆటలు సాగనివ్వలేదు. రూపవతిద్వారా పసిబిడ్డల్ని అంతఃపురంనుండి గుహలో పడేయించాడు. గుహలో దయ్యాలు పసిబిడ్డనునీతని గుడ్డిదాన్ని చేశాయి. భూతాలన్నీ మింగటానికి మీదికివస్తే ఆ పిల్లలు కాళీ విగ్రహం పాదాలు పట్టుకొని ఏడవసాగారు.

ముసలిదానిగా మూగదానిగా మారిపోయిన లోకమోహిని తన తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళినా గుర్తించలేక ఎవరో పిచ్చిదనుకున్నారు. రాజభటులు వెళ్ళగొట్టారు.

చిలుకగా ఉన్న విక్రమార్కుడు తనదేహం లేకపోవటంతో గత్యంతరంలేక వీరసేనుడి దేహంలో పరకాయ ప్రవేశ విద్యతో ప్రవేశించి మాయావీరసేనుడుగా సువర్ణనగరం వెళ్ళాడు.

పసిబిడ్డల్ని ఎవరు కాపాడారు?

లోకమోహిన్ని ఎవరు గుర్తించగలరు?

తిరిగి ఎలా ఆమె నిజరూపం పొందగలదు?

మణిమంజరి మానవాంగనగా అడవుల్లో దిక్కుతెలియక తిరుగుతుంటే ఆమెను ఎవరు కాపాడారు?

వీరసేన విక్రమార్కుల భార్యలు మారిపోయిన తమ భర్తల్ని గుర్తించగలరా?

విక్రమార్కుడు వీరసేనుణ్ణి ఎలా జయించాడు?

ఈ సమాధానాలు వెండి తెరపై చూడండి.

# పాటలు - పద్యాలు :

**శ్లోకం 1** రచన : చిల్లర భావనారాయణరావు

పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం

జయజయ సుధాసార డిండీర నీహార,
కర్పూర శుభ్ర ప్రభాసాంగ కారుణ్య
చిద్రూపిణీ హ్యాస్మణీ
చండముండా సురోద్దండ దోర్దండ శౌండీర్య
సంహారహాళాహాళీ, భద్రకాళీ
సదాపోషితా శేషభక్తావళీ
దివ్యముక్తామణీ రత్నభూషాంబ
కాదంబరీ శాంకరీ
పాహిమాం, పాహిమాం
నమస్తే నమః –

## పద్యం 1

రచన : శ్రీ చిల్లర భావనారాయణరావు

పాడినవారు : మాధవపెద్ది

తులువా! కూయకు విక్రమార్కుడని మాతోసాటిగా నిల్చుదో
ర్బలమా వానికి? మత్కుఠార చకిలోగ్రస్ఫారదుర్వార సం
కులమైపోవును వానిరాజ్యమిక, లోకుల్ మమ్ము జైవెట్టబో
మ్మల సింహాసనమెక్క నేభువనసామ్రాజ్యంబు పాలింపనే

## పాట 1

రచన : సి నారాయణరెడ్డి పాడినవారు : సుశీల, మూర్తి

అతడు : ఎందుకు బిడియము – ఎవరున్నారని
అధరాన సుధబారు కధలే ఝుమ్మన
ఎందుకు బిడియము ఎవరున్నారని

ఆమె : పొగసరి కలువగా
విరిసిన చెలువను
గగనాన నెలరేడు గమనించేనని
అందుకే బిడియము

అతడు : అందుకా బిడియము

ఆమె : నీలాల ముంగురుల మబ్బులమాటుగా
నీమోము చందమామ నిగనిగలాడగా
ఆ పున్నమి జాబిలి
దాగెనులే సిగ్గలి
అందించుము ఓ చెలీ! అందాల కౌగిలి ॥ఎందుకు॥

ఆమె : ఏపూలబాణాలో, ఎదలో నాటగా
ఏపైడి కిన్నెరలో, అల్లనమీటగా,
తెలియని ఒకవింతగా
తీయని గిలిగింతగా
ఒడలెల్ల పొంగెనురా, ఓ రాజసుందరా
అందుకే బిడియము

అతడు : అందుకా బిడియము

## పాట 2

రచన : ఆరుద్ర పాడినవారు : మాధవపెద్ది

ఓ వీణా
మధురముగా కథనము కాయవే
మనగాథ!
మగువవిని ఈ మగసిరికని మరిమరి
మరులుకొనేరీతిగ ప్రీతిగ,
కథనము కాయవే మనగాథ ॥ఓవీణా॥
రాజసాన బలుమేటి ఈ రాజకిరీటి
తన తీయ కళలందు జగమందు లేరు సరిసాటి

రసికుల తలమానికమై రమణుల ఎలకోరికపై
రాలు జవరాలు కరిగించు రాగాలు మీటెద
శతకోటి అని
కథనము కాయవే మనగాథ ॥ఓవీణా॥
లోకైక గంభీర భయదార్క చండప్రచండోగ్రధీరత్వము
రాకాసుధాకరుని లోకువచేసే లాలిత్యము
నీకైదాచితి మదిలో - నెరకానుక చేసితి ఇదిగో
ఓ కలికి! పూములికి! మాకడగంటి చూపులు
కనకాభిషేకాలు కావో ॥అని॥
కథనము కాయవే మనగాథ ॥ఓవీణా॥

## పాట 3

రచన : శ్రీ శ్రీ పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

ఆమె : ఇత్తడి దిమ్మను కానురో
పుత్తడి బొమ్మను నేనురోయ్ - మేల్ పుత్తడిబొమ్మను
నేనురో

చాటుగ దాచిన సత్యాలన్నీ
బైట పోగుపెడతానురో ॥ఇత్తడి॥

అతడు : ఠం ఠం ఠం ఢం ఢం ఆబా ఆబా డాంఫట్

ఆమె : మంచితనానికి కరువంటావా
వంచనచేసి పరువంటావా-నయవంచనచేసి పరువంటావా
కోపమొస్తేను
మనిషినికాను
నామాట లాలించి నీగోల కాలించలేవా ॥ఇ॥

అతడు - శరభ శరభ అశరభ అల్లలబేరా లబలబలబా లబో లబో

ఆమె : తప్పులుచేసి తప్పేవు కాళం
నిప్పులాంటి పెన్నిధి శేకాళం

ఎఱ్ఱనిప్పులాంటి పెన్నిధి భేతాళం
అశ్వరథ శరభా
ఆవు సీగలభా
లేదంటే కాదంటే చూపించుతా పాతాళం ॥ఇ॥

ఆతడు : ఎంత దెబ్బ కొట్టేవే ఎంకమ్మా
చూడవే నామజాఖా చూపెడతా నేజంతడాఖా

ఆమె : కొవ్వినపొట్టలు కరిగిస్తాను
కోరలు కొమ్ములు విరిచేస్తాను – నీ
కోరలు కొమ్ములు విరిచేస్తాను
ఇది పులిమీదపుట్ర - నీ కేలకుట్ర
సీతమ్మ చెరసాలద్వారాలు తెరిపిస్తాను ॥ఇ తడి॥

పాట 4

రచన : చిల్లర భావనారాయణరావు

పాడినవారు : జానకి, సుశీల

రూపవతి : విజయా! ధీరా! రణవిక్రమా!

మణిమంజరి : సరసకళా

రూప : మధురిమలా

ఇద్దరూ : సుమమాల అందుకోర ॥విజయా॥

రూప : నామదీ అనురాగాలతో

రూప : మురిపాల నాట్యగతులూ

మణి : కలహంస నడక వొయలూ

ఇద్దరు : సురశృంగార సుకుమార
కేళిలీల గనరా ॥విజయా॥

రూప : అమనీ విరివయ్యారినీ

మణి : రాలు నే అది భామామణీ

రూప : శరదిందు చంద్రముఖినీ
మణి : నెలక్రుంగి కుందురజినీ
ఇద్దరు : శివపూబోణి పారాణి
రాగరూప వతినీ ॥విజయా॥
రూప : బంభరా అటుపోబోకురా
మణి : ఆగరా ఇది సంపంగిరా
రూప : క్రొందావి తేనెగొనుమా
మణి : అది కావ్యపానమగునా
ఇద్దరు : ఎదలూరింపు సైలింప
జీవభావమే సుమా ॥విజయా॥

## పాట 5

రచన : చిల్లర భావనారాయణరావు

పాడినవారు : లీలా, జానకి

విన్నారా ! ఓ జనులారా ! ఈ కథనూ - విన్నారా
విన్నారా ఈ కథనూ, విక్ర
మార్కుడూ గుణధాముడూ
భువిపాలించు దేవేంద్రుడూ ॥విన్నార॥
ఆరాజు ఒకనాడు కాళినిమెప్పించ
శూలముపైదూకెనూ తనప్రాణాలు బలిచేసెనూ
కాళీమాతా
దీవనచేతా
వెలుగొంది జీవించెనూ - ఆరాజు
వెలలేని విజయాలు సాధించెనూ ॥విన్నార॥
ఒయ్యారి వనితలు ఊర్వశి రంభలు
ఆడిరి పంతాలతో తగవుతీర్చాడు పూమాలతో

ఇంద్రుడు మెచ్చెను
వరముల నిచ్చెను
వేయేండ్లు వర్ధిల్లగా - బొమ్మల
సింహాసనముపైన కొల్వుండగా ॥విన్నార॥
ఒకసన్యాసి భేతాళశక్తిని పొందగా
రాజునురప్పించెనూ! అటుశవమొకటి మోయించెనూ
శవమువేసెను కథల కట్లూ
ఆ! రాజువిప్పెను వానిపట్లూ
ఆ మాయసన్యాసినీ నరికెనూ - అంత
భేతాళుడా రాజువశమాయెనూ ॥విన్నార॥

పాట 6

రచన : జి. విజయరత్నం పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

పల్లవి : సక్కనైన సెందురుడు
సుక్కలన్ని మాయజేసి
ఈడకు సేరాడు
ఒంటరిగానే వలపులగూటికి రమ్మని అంటాడు
ఓలమ్మో మనస్సులోని మరమాలన్నీ నాతో సెబుతాడు
మారాజు మనస్సులోని మరమాలన్నీ నాకే సెబుతాడు


1 చరణం : కళ్ళలోని కమ్మనికైపులు తనవేనంటాడు
ఓయబ్బో తనకేనంటాడు
సైయంటే సేతులుకలిపి సరిజోడంటాడు
ఒ లమ్మో గడసరి మొనగాడే
మెలికలు తిరిగిన సన్నని మీసం దువ్వేమారాజు

మణుసులు చూడని ఏదో లోకం ఎల్దావంటాడు
అబ్బబ్బో మనస్సులోని మరమాలన్నీ
నాకే సెబుతాడు ॥సక్కనైన॥

2 చరణం : మిన్నాగువంటి పిల్ల ముందర నేఉంది!
ఓదొరా! మిసమిసమంటుంది
సయ్యాటలాడుకొంటూ సందడి సెయ్యాలి
ఓ దొరా సరదా తీరాలి
జిమ్మనిపించే ఎచ్చని హాయికి గుమ్మైపోవాలి
వలపుల సంకెళ్ళేసావంటే చిత్తైపోవాలి
అమ్మమ్మమ్మ మనస్సులోని మరమాలన్ని
నాకే సెబుతాడు ॥సక్కనైన॥

# : టెక్నీషియన్లు :

| | |
|---|---|
| నిర్మాత | పింజల సుబ్బారావు |
| స్క్రీన్ ప్లే & దర్శకత్వం | గిడుతూరి సూర్యం |
| కెమేరా | హెచ్. యస్. వేణు |
| రచన | చిల్లర భావన్నారాయణరావు |
| సంగీతం | ఎ. ఎ. రాజ్ |
| పాటలు | సి. నారాయణ రెడ్డి, శ్రీశ్రీ, ఆరుద్ర, చిల్లర, విజయరత్నం |
| కూర్పు | కందస్వామి |
| నృత్యం | కె. యస్. రెడ్డి |
| కళ | వాలి అండ్ కుదరవల్లి నాగేశ్వరరావు |
| మేకప్ | సాంబయ్య, నాయుడు, పోతరాజు, మాధవరావు, శివరాం, కృష్ణ |
| దుస్తులు | మోకా రామారావు |
| అసోసియేట్ దర్శకుడు | జి. వి. ప్రభాకరరావు |
| స్టిల్సు | పి. రామస్వామి |
| స్టూడియో | వాహిని |
| ప్రెస్ పబ్లిసిటి | విజయా |
| సాంగ్స్, రీ-రికార్డింగు | స్వామినాథ్ (విజయాగార్డెన్స్) శివరాం (వాహిని) |
| ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ | జె. కృష్ణమూర్తి |
| ప్రొడక్షను | పి. పి. సుబ్బారావు |
| పబ్లిసిటి | ఎ. యస్. మూర్తి, వెంకటేశ్వర్ |


పి.యస్.ఆర్
పిక్చర్స్
విక్రమార్క
విజయం
దర్శకత్వం: గిడుతూరి సూర్యం నిర్మాత: పింజల సుబ్బారావు